మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

www.tmedia.net.in

సంపుటి : 8
సంచిక : 64
పేజీలు : 4

సోమవారం
22.09.2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## వివరణ /సవరణ



టి మీడియా ఈ పేపర్ లో ఆదివారం సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు అని ముందస్థు ప్రచురణ అనేది పొరపాటున జరిగింది. 21 (ఆదివారం) సద్దుల బతుకమ్మ అని టి మీడియా ప్రచురణ లో చెప్పలేదు.జరిగిన పోరపాటును సవరించు కొంటాము. అందరికి బతుకమ్మ ఉత్సవాల శుభాకాంక్షలు తెలుపుతున్నము.

ఇట్లు

**టి మీడియా కుటుంబం**

## 375 వస్తువులపై...

# తగ్గించిన జీఎస్టీ రేట్లు






- **టీవీలు, ఏసీ ధరలు భారీగా తగ్గింపు-**
- **ఔషధాలు, డయాగ్నస్టిక్ కిట్‌లపై 5 శాతం**

**టి మీడియా, సెప్టెంబర్ 21, ఢిల్లీ బ్యూరో :** సోమవారం నుంచి వస్తు, సేవల పన్ను-జీఎస్టీ కొత్త రేట్లు అమల్లోకి రానున్నాయి. దాదాపు 375 వస్తువులపై తగ్గించిన జీఎస్టీ రేట్లు అమల్లోకి రానున్నాయి. దీంతో వంటగది అవసరాల ఉత్పత్తుల నుంచి ఎలక్ట్రానిక్స్, ఔషధాలు, వాహనాల వరకు ధరలు తగ్గనున్నాయి. నెయ్యి, పన్నీరు, నమ్‌కీన్, కెచప్, జామ్, డ్రై ఫ్రూట్స్, కాఫీ, ఐస్‌క్రీమ్ వంటి వినియోగ వస్తువులతో పాటు ఎ, ాజ, వాషింగ్ మెషీన్ వంటి వస్తువుల ధరలు దిగి రానున్నాయి. జీఎస్టీ సంస్కరణల దృష్ట్యా ఇప్పటికే ఫాస్ట్ మూవింగ్ కన్జ్యూమర్ గూడ్స్-ఖీవీజ+ సంస్థలు రేట్లను తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి. చాలా ఔషధాలు, గ్లూకోమీటర్లు, డయాగ్నస్టిక్ కిట్‌లపై జీఎస్టీ 5 శాతానికి తగ్గించడంతో సామాన్యులకు ధరలు అందుబాటులోకి రానున్నాయి. ఫార్మసీలు ఎమ్ ఆర్ పి తగ్గించాలని లేదా జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలతో మందులను తక్కువ ధరకు విక్రయించాలని ఇప్పటికే ప్రభుత్వం ఆదేశించింది. జీఎస్టీ రేట్లను తగ్గించడం వల్ల ఆటోమొబైల్స్ వినియోగదారులకు ఎక్కువ లబ్ధి చేకూరనుంది. చిన్న కార్లపై 18 శాతం, పెద్ద కార్లపై 28 శాతం జీఎస్టీతో ఇప్పటికే కార్ల ధరలు తగ్గిస్తున్నట్లు అనేక సంస్థలు ప్రకటించాయి. హెల్త్ క్లబ్‌లు, సెలూన్లు, ఫిట్‌నెస్ సెంటర్లు, యోగా సేవలపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. అలాగే రోజువారీ వస్తువులు తలనూనె, సబ్బులు, షాంపులు, టూత్‌బ్రష్, టూత్‌పేస్ట్ వంటి వాటిపై జీఎస్టీని 5 శాతానికి తగ్గించడంతో వాటి ధరలు మరింత చౌకగా మారనున్నాయి. సిమెంట్‌పై జీఎస్టీని 28 నుంచి 18 శాతానికి తగ్గించడంతో గృహ నిర్మాణ ఖర్చులు తగ్గనున్నాయి.కొత్త జీఎస్టీ రేట్లు కారణంగా కొన్ని ప్రాణధార ఔషధాలు, వైద్య పరికరాలు చౌకగా మారనున్నాయి. దీనివల్ల ఆరోగ్య సంరక్షణ సులభంగా మారి ప్రతి పౌరుడికి అందుబాటులో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. గతంలో 12శాతంగా ఉన్న చాలా ఔషధాలపై జీఎస్టీని 5 శాతానికి తగ్గించారు. క్యాన్సర్, జన్యుపరమైన, అరుదైన, హృదయ సంబంధిత రోగాల నుంచి కాపాడే 36 కీలక ప్రాణధార ఔషధాలను జీఎస్టీ నుంచి మినహాయించారు. టీవీలపైనా సోమవారం నుంచి 2 వేల 500 నుంచి 85 వేల రూపాయలకు వరకు ధరలు తగ్గనున్నాయి. స్కీన్ సైజులు, స్పెసిఫికేషన్ల ఆధారంగా ధరలు తగ్గిస్తున్నట్లు సోనీ, ఎల్‌జీ, పానసోనిక్ వంటి సంస్థలు ప్రకటించాయి. ఈ మేరకు సోమవారం నుంచి అమల్లోకి వచ్చే కొత్త ధరల జాబితాను విడుదల చేశాయి. ాజలమీద సగటున 4 వేల 500 వరకూ, డిష్‌వాషర్లపైన 8 వేల వరకు ధర తగ్గనుంది. ప్రముఖ సంస్థలు వోల్టాస్, డైకిన్, గోద్రేజ్, పానసోనిక్, హైయర్ తదితర సంస్థలు ఇప్పటికే కొత్త ధరలను ప్రకటించాయి.ఈ నెల మొదటి వారంలో జరిగిన జీఎస్టీ పాలకమండలి 56వ సమావేశంలో జీఎస్టీ రేట్లను సవరిస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. 12, 28 శాతం శ్లాబులను రద్దు చేస్తూ 5, 18 శాతం శ్లాబులనే ఉంచింది. ఖరీదైన కార్లు, పొగాకు ఉత్పత్తులపై ప్రత్యేకంగా 40 శాతం శ్లాబును ప్రతిపాదించింది. ఈ జీఎస్టీ సంస్కరణలతో దాదాపు 2 లక్షల కోట్ల రూపాయలు ఆర్థిక వ్యవస్థలోకి వస్తాయని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.

## విదేశీ వస్తువులను

# వదిలించుకోండి..

### స్వదేశీ వస్తువులను మాత్రమే కొనండి



**టి మీడియా, సెప్టెంబర్ 21, ఢిల్లీ బ్యూరో :**
భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జాతిని ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు. సెప్టెంబర్ 22 నుండి దేశంలోని ప్రతి ఇంటిలో సంతోషం వెల్లువిరుస్తుందని ప్రధాన మోదీ అన్నారు. 99 శాతం వస్తువులపై కేవలం 5 శాతం పన్ను మాత్రమే విధించడం జరుగుతుందన్నారు. ఈ సంస్కరణలు భారతదేశ వృద్ధిని వేగవంతం చేస్తాయన్న ప్రధాని.. ఈ కొత్త రేట్లు అనేక వస్తువుల ధరలను తగ్గిస్తాయని, సామాన్యులకు గణనీయమైన ఉపశమనం కలిగిస్తాయని అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. తదుపరి తరం జి ఎస్ టి సంస్కరణలు, ఈ పొదుపు పండుగ సందర్భంగా దేశవ్యాప్తంగా లక్షలాది మందికి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు మోదీ. నవరాత్రి మొదటి రోజున స్వావలంబన దిశగా ఒక పెద్ద అడుగు వేస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రేపటి నుండి అందరికీ తీపి కబుర్లు అందుతాయన్నారు. పొదుపు పండుగ నుండి అందరూ ప్రయోజనం పొందుతారన్నారు. ఈ కొత్త రేట్లు అనేక వస్తువుల ధరలను తగ్గిస్తాయని, సామాన్యులకు గణనీయమైన ఉపశమనం కలిగిస్తాయని అన్నారు. జీఎస్టీ అమలు తర్వాత ఇది అతిపెద్ద సంస్కరణగా భావిస్తున్నారు.జీఎస్టీని సంస్కరించాలనే ఈ నిర్ణయం స్వావలంబన భారతదేశం వైపు ఒక ప్రధాన అడుగు" అని ప్రధాని మోదీ జాతినుద్దేశించి అన్నారు. "జీఎస్టీ సంస్కరణ దేశంలోని అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూరుస్తుంది. వివిధ పన్నుల కలయికగా ఉన్న మునుపటి పన్ను వ్యవస్థ సామాన్య పౌరుడికి మేలు చేస్తుంది. ప్రజా ప్రయోజనం కోసం, జాతీయ ప్రయోజనం కోసం జీఎస్టీని అమలు చేసాము. ఇప్పుడు దేశం డజన్ల కొద్దీ పన్నుల భారం నుండి విముక్తి పొందింది. ఒకే దేశం, ఒకే పన్ను' కల సాకారమైంది. అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.తగ్గిన జీఎస్టీ రేటుతో పౌరులు తమ కలలను సాధించుకోవడం ఇప్పుడు సులభం అవుతుందని ప్రధాని మోదీ అన్నారు. చాలా రోజువారీ వస్తువులు మరింత సరసమైనవిగా మారాయి. 99% వస్తువులపై ఇప్పుడు 5% మాత్రమే పన్ను విధించడం జరుగుతుందని ఆయన అన్నారు. స్వతంత్ర భారతదేశంలోని ప్రధాన పన్ను సంస్కరణలు అన్ని రాష్ట్రాలను కలుపుకోవడం ద్వారా సాధ్యమయ్యాయని ప్రధాని మోదీ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రయత్నాల ఫలితంగా దేశం ఇప్పుడు డజన్ల కొద్దీ పన్నుల నుండి విముక్తి పొందిందని ప్రధాని అన్నారు. 2014లో దేశసేవ చేసే అవకాశం మాకు ఇచ్చినప్పుడు, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, జాతీయ ప్రయోజనాల దృష్ట్యా జి ఎస్ టి ని ప్రాధాన్యతగా చేసుకున్నామని ప్రధాని మోదీ తెలిపారు. ప్రతి వాటాదారుడితో చర్చించాము, ప్రతి రాష్ట్రంలోని ప్రతి సందేహాన్ని పరిష్కరించాము. ప్రతి ప్రశ్నకు పరిష్కారాలను కనుగొన్నాము" అని ప్రధాన మంత్రి మోదీ అన్నారు. ఈ సంస్కరణలు భారతదేశ వృద్ధిని వేగవంతం చేస్తాయి, వ్యాపారం చేయడాన్ని సులభతరం చేస్తాయి. అభివృద్ధి కోసం పోటీలో ప్రతి రాష్ట్రాన్ని సమాన భాగస్వామిగా చేస్తాయి" అని ప్రధాని మోదీ అన్నారు.మన వ్యాపారులు పన్నుల వలలో చిక్కుకున్నారు.లతో అనుబంధించిన వ్యాపారాల నుండి గొప్ప అంచనాలు ఉన్నాయి. మన చిన్న పరిశ్రమలు ఏమి ఉత్పత్తి చేసినా, అవి ప్రపంచంలోనే అత్యుత్తమంగా ఉండాలి" అని ప్రధాని మోదీ అన్నారు. దేశ ప్రజలను ఉద్దేశించి 19 నిమిషాల పాటు చేసిన ప్రసంగంలో, ప్రతి ఇల్లు స్వదేశీకి చిహ్నంగా మారాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

## గాజులరామారంలో...

# హైడ్రా కూల్చివేతలు





- **300 ఎకరాలకుపైగా ప్రభుత్వ స్థలం ఆక్రమణ**
- **100 ఎకరాల్లో కంచె వేయనున్న హైడ్రా**

**టి మీడియా, సెప్టెంబర్ 21,హైదరాబాద్ బ్యూరో :**
హైదరాబాద్‌లోని గాజుల రామారంలో హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. ఇక్కడ 100 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కబ్జాదారులు అక్రమించారు. 60 నుంచి 70 గజాల్లో ఇళ్లను నిర్మించి, రూ.10 లక్షల చొప్పున అమ్మకాలు చేశారు. దీనిపై ఫిర్యాదు అందడంతో హైడ్రా రంగంలోకి దిగింది. ఆక్రమణదారుల చేతుల్లో రూ.4,500 కోట్ల విలువైన ప్రభుత్వ భూములు ఉన్నట్లు గుర్తించింది. సర్వే నంబర్ 397లో నిర్మించిన అక్రమ ఇళ్లను కూల్చివేసింది.మరోవైపు కూల్చివేతలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. తామంతా డబ్బులకు ఇళ్లను కొనుక్కున్నామని, వాటిని అమ్మిన వాళ్లపై చర్యలు తీసుకోవాలంటూ చిన్న పిల్లలతో కలిసి జేసీబీ వాహనాలకు అడ్డుగా నిల్చొని నిరసన తెలిపారు. ఇక్కడ మొత్తం 300 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా, 100 ఎకరాలు కబ్జాకు గురైంది. అక్రమ కట్టడాల కూల్చివేత అనంతరం రూ.15 వేల కోట్ల విలువైన 300 ఎకరాల భూమికి హైడ్రా కంచె వేయనుంది.హైదరాబాద్‌లోని ఐటీ కారిడార్‌కు 10 కి.మీ. దూరంలో ఉన్న గాజుల రామారంలోని వందల ఎకరాల ప్రభుత్వ భూముల్లో పక్కా నిర్మాణాలు వెలిశాయి. స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, టీజీఐఐసీ, హెచ్ఎండీఏ, హౌసింగ్‌బోర్డు విభాగాలకు దశాబ్దాల క్రితం అప్పటి ప్రభుత్వాలు భూములిచ్చాయి. ఆయా విభాగాలు తమ కార్యకలాపాలు ప్రారంభించకపోవడంతో కొందరు అక్రమార్కులు గత మూడు, నాలుగేళు ్గా పథకం ప్రకారం భూములను కబ్జా చేస్తున్నారు.

### సింగిల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి

గాజులరామారంలోని ప్రభుత్వ స్థలాలను అక్కడున్న కొందరు చోటామోటా నేతలు క్రమంగా సొంతం చేసుకుంటున్నారు. మూడున్నరేళ్లలో ఏకంగా 103 ఎకరాల భూములు ఆక్రమించేశారు. ఈ ప్రాంతాల్లో ఎకరా మార్కెట్ విలువ రూ.40-50 కోట్ల వరకు ఉంటుంది. ఆ లెక్కన రూ.4500 కోట్ల విలువైన భూములు అన్యాక్రాంతమయ్యాయి. కుత్బుల్లాపూర్, గాజుల రామారం, చింతల్ పరిసర ప్రాంతాల్లో పనులు చేసుకుంటున్న వారికి సింగిల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి అమ్మేస్తున్నారు. ప్రభుత్వ స్థలాలు పర్యవేక్షించాల్సిన రెవెన్యూ, విద్యుత్ అధికారుల్లో కొందరు వీరికి సహకరిస్తుండడంతో కరెంటు మీటర్లొస్తున్నాయి. నల్లా కనెక్షన్లూ ఇస్తున్నారు. దీంతో కొందరు అప్పులు చేసి మరీ సొంత ఇళ్లు కొంటున్నారు. వీటిని అమ్మి, సొమ్ము చేసుకుంటున్న కబ్జాదారులు బహుళ అంతస్తుల భవనాలను కట్టుకుని, ఖరీదైన కార్లలో తిరుగుతున్నారు.



## బిహార్‌లో గేరు మార్చిన కాంగ్రెస్

### త్వరలో ప్రియాంకాగాంధీ యాత్ర
### ఆ ఓటు బ్యాంకులే టార్గెట్!

**టి మీడియా, సెప్టెంబర్ 21, ఢిల్లీ బ్యూరో :**
బిహార్ గడ్డపై అసెంబ్లీ ఎన్నికల వేడి రాచుకుంటోంది. 1990వ దశకం నుంచి అక్కడి రాజకీయ పటంలో కనిపించకుండా పోయిన కాంగ్రెస్ పార్టీ మళ్లీ యాక్టివేట్ అవుతోంది. అలనాటి పూర్వ వైభవాన్ని తిరిగి సాధించేందుకు సర్వశక్తులను ఒడ్డుతోంది. అగ్రనేతల యాత్రలతో ఓటర్లకు చేరువయ్యేం దుకు ప్రయత్నిస్తోంది. ఇటీవలే రాష్ట్రంలో 16 రోజుల పాటు 'ఓటర్ అధికార్ యాత్ర'ను రాహుల్ గాంధీ నిర్వహించారు. బిహార్ తమకు చాలా ముఖ్యమనే సందేశాన్ని రాష్ట్ర ప్రజల్లోకి పంపేందుకు తొలిసారిగా పట్నా వేదికగా బుధవారం (సెప్టెంబరు 24న) కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ)

మిగతా 4లో..

## పాత వాటికి ఇవ్వలేం


### - కొత్త నిర్మాణాలకు మాత్రమే తగ్గింపు



**టి మీడియా, సెప్టెంబర్ 21,హైదరాబాద్ బ్యూరో:** కొన్ని రకాల నిర్మాణ సామగ్రిపై ఈ నెల 22 నుంచి జీఎస్?టీ తగ్గింపు అమల్లోకి రానుంది. తద్వారా నిర్మాణ వ్యయం తగ్గే అవకాశం ఉంది. ఎంత మేరకు తగ్గుతుందనే అంశంపై బిల్డర్లు మదింపు చేస్తున్నారు. దీని ప్రకారం ఇళ్ల కొనుగోలుదారులకు బదిలీ చేస్తారా? అంటే మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. సిమెంట్, టైల్స్, మార్బుల్స్ వంటి సామగ్రిపై జీఎస్?టీ శ్లాబులను మార్చారు. సిమెంట్ సరఫరాదారులు ధరలు తగ్గిస్తే, గృహ కొనుగోలుదారులకు ఆ ప్రయోజనాన్ని అందిస్తామని కాన్ఫెడరేషన్? ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) వెల్లడించింది.రెండు నుంచి రెండున్నర శాతం తగ్గే అవకాశం : ధరలు తగ్గింపు కొత్త ప్రాజెక్టులపై ఉంటుందని, నిర్మాణంలో ఉన్న వాటిపై కాదని కొందరు బిల్డర్లు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. నగరంలోని బంజారాహిల్స్?లో ఏర్పాటు చేసిన 'నగరం లోపల నగరం - ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్' సమావేశంలో ఏఎస్?బీఎల్ సంస్థ సీఈవో అజితేశ్ కొరుపోలు దీనిపై వివరణ ఇచ్చారు. స్టీల్?పై జీఎస్?టీ 18 శాతంలో ఎటువంటి మార్పు లేదని ఆయన అన్నారు. సిమెంట్?పై జీఎస్టీ 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించారని ఆయన పేర్కొన్నారు. మరి కొన్నింటిపై ఇప్పుడు 5 శాతం ఉంటే 18 శాతానికి పెంచారని తెలిపారు. ఇవన్నీ మదింపు చేశాక జీఎస్?టీ రేట్ల సవరణతో నిర్మాణ వ్యయం రెండు నుంచి రెండున్నర శాతం తగ్గే అవకాశం ఉంటుందని వెల్లడించారు.అలా చేస్తే సమస్యలు తలెత్తుతాయి : అయితే ఇప్పటికే నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు 60 శాతం వరకు సామగ్రి కొనుగోలు చేసి ఉంటారు. అంతేకాకుండా ముందు కొనుగోలు చేసిన వారి కంటే తర్వాత కొనుగోలు చేసే వారికి తక్కువ ధరకిస్తే సమస్యలు తలెత్తుతాయని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో పాత ప్రాజెక్టుల్లో ధరలు తగ్గించడం కంటే, ప్రొడక్ట్ అప్?గ్రేడ్ చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీనిపై అధ్యయనం చేస్తున్నామని చెప్పారు. ఈ కారణాల వల్ల కొత్త ప్రాజెక్టులకు మాత్రం తగ్గింపు వర్తిస్తుందని వెల్లడించారు. కేవలం ఆఫీస్ కారిడార్ అనే పరిమితిని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ దాటిందని, నివాస, వినోద, ఆహార కేంద్రాలతో నగరంలోనే నగరంగా ఎదిగిందని పేర్కొన్నారు.

## నేటి నుంచి విజయవాడలో దసరా ఉత్సవాలు

- **11 అవతారాలలో దుర్గమ్మ దర్శనం**



**టి మీడియా, సెప్టెంబర్ 21,విజయవాడ :** కనకదుర్గమ్మ ఆలయం దసరా ఉత్సవాలకు సిద్ధమైంది. సోమవారం నుంచి ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలు ప్రారంభం కానుంది. సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు తిథుల ప్రకారం 11 రోజుల పాటు ఉత్సవాలు జరగనున్నాయి. ప్రతి ఏడాది పది అవతారలలో దర్శనం ఇచ్చిన అమ్మ వారు ఈసారి 11వ ప్రత్యేక అవతారం కాత్యాయనీ దేవిగా భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. ఉత్సవాల సందర్భంగా రూ.500 టికెట్లను రద్దు చేశారు.సాధారణ భక్తులకే అధిక ప్రాధాన్యం ఇస్తామని, వీఐపీ, వీవీఐపీ భక్తులకు ఉదయం 7 నుంచి 9 గంటల వరకు మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు దర్శనం కేటాయిస్తామని వెల్లడించారు. వృద్ధులు, వికలాంగులు, గర్భిణీలకు సాయంత్రం 4 గంటలకు దర్శనం ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. అమ్మ వారి భక్తులకు అన్నదానం, ప్రసాదం పంపిణీ కూడా నిత్యం జరుగుతాయని చెప్పారు. క్యూ లైన్‌లో నీళ్ల బాటిళ్లు, బిస్కెట్, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేస్తామన్నారు.

# రూ.2 ప్రీమియంతో రూ.20 లక్షల ప్రమాద బీమా

- ప్రధానమంత్రి సురక్ష బీమా పథకం అమలుకు శ్రీకారం

**టి మీడియా,సెప్టెంబర్ 21,భూపాలపల్లి :**
కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డులో నమోదైన ప్రతి కూలీకి పీఎం సురక్ష బీమా పథకాన్ని అమలు చేస్తోంది. పీఎంఎస్?బీవై పథకంలో నమోదు చేసుకున్న 18 నుంచి 70 ఏళ్లలోపు కూలీలు బ్యాంకు లేదా పోస్టాఫీసులో అకౌంట్? ఉన్నవారు సంబంధిత కార్యాలయాలను సంప్రదించాలి. ఆ తర్వాత రాతపూర్వకంగా ప్రధానమంత్రి సురక్ష బీమా పథకంలో నమోదు చేయాలని దరఖాస్తుతో పాటు రూ.20 చెల్లించి బీమా వర్తించేలా నమోదు చేసుకోవాలి.అలా నమోదైనవారు ఉపాధి పని ప్రదేశంలో దురదృష్టవశాత్తు అనుకోని ఘటనలతో మృతి చెందినా, శాశ్వత వైకల్యం పొందినా రూ.2 లక్షలను కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. పాక్షిక వైకల్యమైతే రూ.లక్ష వరకు ఇన్సూరెన్స్ అందిస్తారని అధికారులు చెబుతున్నారు.

**1.32 లక్షల మంది కూలీలు**
భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా 12 మండలాలు, 248 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు నమోదు చేసుకున్న కుటుంబాల సంఖ్య దాదాపు 1.1 లక్ష వరకు ఉంటుంది. ఇందులో కూలీలు 2.41 లక్షల మంది ఉన్నారు.



అయితే జాబ్ కార్డు నమోదు చేసుకున్నవారిలో చాలా మంది పనులకు రాకుండా కేవలం ప్రభుత్వ ప్రయోజనాలను పొందడం కోసమే నమోదై ఉంటారు. దీంతో యాక్టివ్ జాబ్ కార్డులు 71 వేలు ఉండగా, అందులో 1.32 లక్షల మంది కూలీలుగా నమోదు చేసుకున్నారు.

**పథకంపై కూలీలకు లేని అవగాహన**
ప్రధానమంత్రి సురక్ష బీమా పథకానికి సంబంధించి ఇంకా చాలా మందికి సరైన అవగాహన లేదు. దీనిపై కూలీలకు అవగాహన కల్పించి వంద శాతం బీమా పథకంలో నమోదు చేయించాల్సిన అవసరం అధికారులతో పాటు ప్రభుత్వానికి కూడా ఉంది. ఈ విషయమై డీఆర్డీవో బాలకృష్ణ మాట్లాడుతూ పీఎంఎస్‌బీవైకి సంబంధించి క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పిస్తూ జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ బీమా పథకంలో భాగస్వాములయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

**నేరుగా బ్యాంకు అకౌంట్ నుంచే డెబిట్**
ఈ పథకానికి వర్తించే ప్రీమియంను గతంలో ఉన్న రూ. 12 నుంచి రూ.20కి పెంచింది. ప్రతి సంవత్సరం జూన్ 1లోగా ఈ ప్రీమియం పాలసీదారుల బ్యాంకు ఖాతా నుంచి ఆటో డెబిట్ పద్ధతిలో కట్ అవుతూ ఉంటుంది. ఒకవేళ జూన్ 1 తర్వాత ఆటో డెబిట్ పద్ధతి ద్వారా మీ ఖాతా నుంచి డబ్బు కట్ అయినట్లయితే ఆ తేదీ నుంచి పీఎంఎస్?బీవై పథకం అమలు అవుతుంది.

**కవరేజ్ ఎంత?**
ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన పథకం కింద చందాదారుడు ప్రమాదానికి గురై మరణించినా లేదా శాశ్వతంగా వైకల్యానికి గురైనా రూ.2 లక్షలు, పాక్షిక వైకల్యానికి గురైతే రూ.1 లక్ష బీమాను చెల్లిస్తారు. ప్రమాదంలో రెండు కళ్లు పూర్తిగా కోల్పోయినా, రెండు చేతులు, కాళ్లు కోల్పోయినా దానిని శాశ్వత వైకల్యంగా పరిగణిస్తారు. అదే ఒక కాలు లేదా ఒక చెయ్యి కోల్పోయి, కంటి చూపు కోల్పోతే దానిని పాక్షిక వైకల్యంగా గుర్తిస్తారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**టి మీడియా,సెప్టెంబర్ 21,ఖమ్మం:**
పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్ ) చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సంబంధించి 97 మంది లబ్ధిదారులకు రూ. 41 లక్షలు మంజూరయ్యాయి. కాగా లబ్ధిదారులకు.. ఖమ్మం గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ చెక్కులు అందజేశారు. ఎంపీ రఘురాం రెడ్డి ప్రత్యేక చొరవతోనే పేదలకు లబ్ధి.ఈ సందర్భంగా..పీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఎంపీ రఘురాం రెడ్డి గారు ప్రత్యేక చొరవ చూపి.. అర్హులైన పేదలందరికీ సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధి చేకూరుస్తున్నారని అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్లలో అత్యవసర వైద్య చికిత్సలు పొందిన పేదలను ఆదుకునేందుకు.. వేగంగా ఆర్థిక తోడ్పాటు అందేలా చూస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా చెక్కులు పొందిన లబ్ధిదారులు.. ఎంపీ రఘురాం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రఘునాథపాలెం మండలాధ్యక్షులు బాలాజీ నాయక్, ఏన్కూరు మండలాధ్యక్షులు స్వర్ణ నరేందర్, మాజీ కార్పొరేటర్ వడ్డెబోయిన నరసింహారావు, టీపీసీ మెంబర్ ఉమ్మినేని కృష్ణ, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఉప్పునూతల నాగేశ్వరరావు, నాయకులు ఒంటికొమ్ము శ్రీనివాసరెడ్డి, డివిజన్ అధ్యక్షులు అర్వపల్లి శివ, బోడా శ్రావణ్, కాంపాటి వెంకన్న, మైనార్టీ నాయకులు గౌస్, ఐఎన్ టీయూసీ నాయకులు విప్లవ కుమార్, గురుమూర్తి, కరాటే వేణు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.




## అంధ విద్యార్థులకు అండగా దేశాయి పద్మజా రెడ్డి

**టీ మీడియా , సెప్టెంబర్ 21 ,ఆత్మకూర్:**
దేశాయి సరళాదేవి లక్ష్మారెడ్డి గార్ల జ్ఞాపకార్థం వారి కుమార్తె దేశాయి పద్మజా రెడ్డి ఆత్మకూర్ సమ్మిళిత ఫౌండేషన్ అంధ విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇంత మంది అంధ విద్యార్థులను చేర దీసి వారికి కావాల్సిన సదుపాయాలు కల్పిస్తున్న సమ్మిళిత పౌండేషన్ ఫౌండర్ గాండ్ల శివకుమార్ ను అభినందించారు. మధ్యతరగతి కుటుంబంలో పుట్టి ఇంతటి పెద్ద సేవ కార్యక్రమం ను కొనసాగిస్తున్నందుకు చాలా సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో సమ్మిళిత ఫౌండేషన్ కు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి తన వంతు కృషి చేస్తామని తెలిపారు. వారికి సమ్మిళిత ఫౌండేషన్ తరపున ఫౌండర్ గాండ్ల శివకుమార్ ధన్యవాదాలు తెలిపారు. సమాజ సేవ చేయడం మన అదృష్టంగా భావించి ప్రతి ఒక్కరు ఇలా ముందుకు వచ్చి అంధ విద్యార్థులకు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాలీబాల్ కోచ్ ఖాదర్, కబడ్డీ కోచ్ శ్రీనివాసులు, వెంకటరాములు ఎల్లన్న ,తదితరులు పాల్గొన్నారు



## జేఏసీ కన్వీనర్‌గా చిలుక బాలసాగర్

- నియామకపత్రాన్ని అందజేత

**టీ మీడియా, సెప్టెంబర్ 21 ,వనపర్తి బ్యూరో :**
డా.విశారదన్ మహరాజ్ నాయకత్వంలో తెలంగాణ గడ్డపై సామాజిక న్యాయం రాజ్యాధికారం సాధించాలని లక్ష్యంతో మార్చ్ 31 హైదరాబాద్ బాగ్లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన బీసీ, ఎస్సీ, ఎస్టీ రైట్స్ %ట% రాజ్యాధికార సాధన జేఏసీ ఉద్భవించింది. వనపర్తి జిల్లా కేంద్రంలో నూతన జేఏసీ కమిటీని అన్గారినవర్గాల రాజ్యాధికారం కోసం అలుపెరుగని కృషి చేస్తున్న చిలుక బాలరాజు సాగర్ ను ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా చిలుక బాలరాజ్ సాగర్ మాట్లాడుతూఈ యొక్క జేఏసీ వనపర్తి జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలం, గ్రామంలో పర్యటిస్తూ క్షేత్రస్థాయిలో 93% పేద వర్గాలను రాజ్యాధికారం వైపు నడిపిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ నేతలు భోజ రాజు,దస్తగిరి వాల్మీకి, వీరపాగ రామకృష్ణ, బంకల ఎల్లయ్య, ఎల్ల స్వామి, నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు



## హైదరాబాద్‌లోభారీ వర్షం

### రోడ్లు జలమయం, రాకపోకలకు అంతరాయం

**టి మీడియా, సెప్టెంబర్ 21,హైదరాబాద్ బ్యూరో:** హైదరాబాద్? నగరంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం భారీ వర్షం కురిసింది. ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట, నాగోల్, మన్సూరాబాద్, రామోజీ ఫిల్మ్‌సిటీ పరిసర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. హైదరాబాద్-విజయవాడ నేషనల్ హైవేపై పలు చోట్ల వర్షపు నీరు చేరడంతో వాహనాల రాకపోకలు నెమ్మదిగా సాగుతున్నాయి. అల్పపీడనం ఏర్పడే అవకాశం : రానున్న 3 రోజులు తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. అదే సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని తెలిపింది. ఈనెల 25 నాటికి తూర్పు మధ్య బంగాళాఖాతం దాని సమీపంలోని ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంలో ఒక అల్పపీడన ప్రాంతం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం సంచాలకులు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఆ అల్పపీడనం దక్షిణ ఒడిశా ఉత్తరాంధ్ర కోస్తా తీరం సమీపంలో ఈనెల 26 నాటికి వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని చెప్పారు. ఈనెల 27 నాటికి అదే ప్రాంతంలో వాయుగుండం సముద్ర తీరం దాటే అవకాశం ఉందని తెలిపారు.రంగారెడ్డి జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. తుక్కుగూడ, మహేశ్వరం, శ్రీనగర్, ఆర్సీఐ కాలనీ సర్దార్‌నగర్, ఇమంగుడలో జోరు వాన పడింది. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల వర్షం కురిసింది. నల్గొండ, నార్కట్‌పల్లి, చిట్యాల, చౌటుప్పల్, తిరుమలగిరి, మోత్కూర్‌లో వర్షం కురుసింది.నల్గొండలో బతుకమ్మ వేడుకలకు వర్షం ఆటంకం కలిగించింది.






## వృద్ధాశ్రమంలో నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

**- పాల్గొన్న కొమ్ము భరత్ భూషణ్**

**టి మీడియా ,మీడియా సెప్టెంబర్ 21 వనపర్తి బ్యూరో :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవం మరియు బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు అలంపూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ రావుల రవీంద్రనాథ్ రెడ్డి గార్ల జన్మదిన సందర్భంగా సేవ పక్షం-2025 కార్యక్రమంలో భాగంగా బిజెపి మహబూబ్ నగర్ జిల్లా ఉపాధ్యక్షులు, కొత్తకోట మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కొమ్ము భరత్ భూషత్ గారి చేతుల మీదుగా వనపర్తి జిల్లా కేంద్రంలోని చాముండేశ్వరి వృద్ధాశ్రమం నందు వృద్ధులకు ఉచితంగా ఒక నెలకు సరిపడే కిరాణా సామాగ్రి వితరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా చాముండేశ్వరి వృద్ధాశ్రమం నిర్వాహకురాలు శ్రీమతి వెంకటేశ్వరమ్మ వృద్ధాశ్రమంలోని వృద్ధుల అందరి తరపున ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు మరియు డాక్టర్ రావుల రవీంద్రనాథ్ రెడ్డి గారికి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వృద్ధాశ్రమం నడపడానికి సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము భరత్ భూషణ్ వనపర్తి యువమోర్చా నాయకుడు రాము కొత్తకోట యువ మోర్చా నాయకుడు కిట్టు తదితరులు పాల్గొన్నారు.

# రిప్లెక్టివ్ టేప్‌లు, రియల్ మార్కింగ్ ప్లేట్లు

- అతికించాలని సూచన
- ప్రమాదాలు నివారణకు ప్రభుత్వ నిర్ణయం

**టీ మీడియా ,సెప్టెంబర్ 21,హైదరాబాద్ బ్యూరో :**
రోడ్డుపై ఆగిఉన్న, నెమ్మదిగా వెళ్తున్న వాహనాలను గుర్తించలేక వెనక నుంచి ఢీకొట్టి ప్రమాదాల బారిన పడి పలువురు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. రాత్రి వేళల్లో వాహనాల సమీపానికొచ్చే వరకు కంటికి కనిపించకపోవడంతోనే చోదకులు ఢీకొడుతున్నారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. త్రిచక్ర వాహనాలు, బస్సులు, ట్రాక్టర్లు, ఆటోలు, గూడ్స్ సహా అన్ని రకాల వాహనాలపై రిఫ్లెక్టివ్ టేప్‌లు, రియర్ మార్కింగ్ ప్లేట్లు తప్పనిసరిగా ఉండాలని ఆదేశాలు జారీ చేసింది.

**పక్కాగా అమలు**
ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను రవాణా శాఖ అధికారులు పక్కాగా అమలు చేస్తున్నారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రవాణా కార్యాలయానికి వచ్చే వాహనాలను నిశితంగా పరిశీలించి, రిఫ్లెక్టివ్ టేప్‌లు ఉంటేనే ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, రెన్యూవల్, రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేస్తున్నారు. నకిలీ, నాణ్యత లేని రిఫ్లెక్టివ్ టేపులను అరికట్టి ఏఐఎస్ 057, 089, 090 వంటి అంతర్జాతీయ ప్రమాణాలు కలిగినవి నాణ్యమైనవే అతికించాలని అధికారులు స్పష్టం చేస్తున్నారు.




**కొన్ని ఘటనలు**
ఈ నెల 2న నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం అంకిరావుపల్లి రోడ్డుపై ఆగి ఉన్న బస్సును ఓ ద్విచక్ర వాహనదారుడు వెనుక నుంచి ఢీకొట్టి తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చేరాడు.గత నెల 15న మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం మాచారం వద్ద 44వ నేషనల్? హైవేపై ప్రైవేటు బస్సు ముందున్న లారీని ఢీకొట్టింది. ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. అంతేకాకుండా 14 మంది తీవ్రంగా గాయపడ్డారు.నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం రేవల్లి శివారులో 167 జాతీయ రహదారిపై ఆగిన లారీని ద్విచక్రవాహనం ఢీకొన్న ఘటనలో ఇద్దరు యువకులు దుర్మరణం పాలయ్యారు. గత నెల 26న అచ్చంపేటలో నిలిపి ఉన్న లారీని ఓ ఆటో వెనుక నుంచి వేగంగా ఢీకొట్టడంతో నలుగురు గాయపడి ఆసుపత్రిలో చేరారు.

**రిఫ్లెక్టర్ల ఉపయోగాలు ఇవీ**
తక్కువ కాంతిలోనూ వాహనాలు మన ముందు స్పష్టంగా కనిపిస్తాయి.రాత్రిపూట, పొగమంచు వంటి ప్రాంతాల్లో డ్రైవర్లను ఈ టేప్?లు అప్రమత్తం చేస్తాయి.రోడ్లపై స్లైకింగ్ చేసేటప్పుడు సులభంగా ఎదుటివారు కనబడతారు. దూరం నుంచి వచ్చే ఇతర వాహనదారుల దృష్టిని ఆకర్షించొచ్చు.

**పండుగ దృష్ట్యా జాగ్రత్తలు అవసరం**
ప్రస్తుతం బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో వాహనదారులు జాగ్రత్తగా నడపాలని పోలీసులు సూచిస్తున్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంటుందని హెచ్చరిస్తున్నారు. రవాణా శాఖ నియమ నిబంధనలు పాటిస్తూ నెమ్మదిగా వెళ్లాలని చెబుతున్నారు. ఈ రిఫ్లెక్టివ్? టెప్?, రియల్? మార్కెట్? ప్లేట్లు అమర్చుకోవడం వల్ల ప్రమాదం జరిగే చివరి క్షణంలోనైనా అప్రమత్తం కావచ్చని సూచిస్తున్నారు. ద్విచక్రవాహనాలు నడిపేవారు హెల్మెట్? ధరించాలని, దానివల్ల అనుకోని ప్రమాదం జరిగినా బయటపడొచ్చని అంటున్నారు.

## మహారాష్ట్రకు ఒకరు హైదరాబాద్‌కు మరొకరు

- ఇందిరమ్మ బిల్లుల కోసం లబ్ధిదారుల పాట్లు
- సమస్య పరిష్కారానికి కార్యాలయాల చుట్టూ

**టి మీడియా, సెప్టెంబర్ 21,హైదరాబాద్ బ్యూరో:**
సాంకేతిక సమస్యలు, చిన్న చిన్న తప్పులతో ఇందిరమ్మ బిల్లులకు ఆటంకం ఏర్పడుతోంది. అన్నీ సక్రమంగా ఉంటేనే వారం రోజుల్లో హౌసింగ్? బిల్లు వస్తోంది. చాలా మంది ఆధార్‌కార్డులో ఒక ఇంటి పేరు, మంజూరు పత్రంలో మరో పేరు ఉండటం వల్ల వారి బిల్లు ఆగిపోతోంది. కంప్యూటర్‌లో లబ్ధిదారుల ఆధార్ నమోదు నంబరు తప్పుగా ఎంటర్ చేయడంతోనూ కొన్ని సార్లు సమస్య వస్తోంది. పంచాయతీ సెక్రటరీలు బిల్లు కోసం జీపీఎస్ విధానంతో స్మార్ట్?ఫోన్?తో ఇంటి నిర్మాణం ఫొటో తీసి అప్‌లోడ్ చేస్తున్నారు. కొన్నిసార్లు దూరం వెళ్లాక అప్‌లోడ్ కావడం వల్ల లొకేషన్ మారిపోతోంది. హైదరాబాద్‌లో నగరంలోని గృహ నిర్మాణ సంస్థ ప్రధాన కార్యాలయం నుంచి ఆదేశాలు వస్తే మళ్లీ మొదటి నుంచి ఫొటో తీయాలి. ఇదంతా జరిగేందుకు సుమారు నెలకు పైగా సమయం పడుతోంది.

**బిల్లురాక రెండు నెలలు పని నిలిపివేసి**




ఆదిలాబాద్? జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ కాలనీకి చెందిన కూలీ పనిచేసే సీహెచ్ మనోజ్ పునాది వరకు ఇలా నిర్మించుకున్నారు. లొకేషన్ తప్పుగా పడటం, బ్యాంకు అకౌంట్? నంబరు తప్పుగా ఉండటం వల్ల రెండు నెలలు బిల్లురాక పని నిలిపివేశారు. తాజాగా బస్సు ఛార్జీలు పెట్టుకొని హైదరాబాద్ వెళ్తేనే సమస్య పరిష్కారమైంది.

**మహారాష్ట్ర వెళ్లి డబ్బులు తీసుకోవాల్సిన పరిస్థితి**
ఆదిలాబాద్‌లోని బ్రాహ్మణవాడ నివాసి ఉదయ్‌సింగ్ భార్య పేరిట ఇల్లు మంజూరవడంతో బేస్?మెంట్(పునాది) వరకు నిర్మించుకొని బిల్లుకోసం ఎదురుచూస్తున్నారు. ఆరాతీస్తే ఆధార్ అనుసంధానం సిండికేట్ బ్యాంకుతో అయిందని తెలుసుకొని ఆ అకౌంట్లో డబ్బు పడినట్లు గుర్తించారు. కాగా ఆదిలాబాద్‌లో ఆ బ్యాంకు బ్రాంచి ఎత్తివేశారు. చివరకు మహారాష్ట్రలో ఉన్న పాంఢ్రకవడకు వెళ్లి డబ్బులు తీసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది.లబ్ధిదారుల ఆధార్ లింకైన ఖాతాలో డబ్బులు జమవుతున్నాయి. కొందరివి పోస్టల్ అకౌంట్లలో పడుతుండటంతో విషయం తెలియక తికమక పడుతున్నారు. పలు అకౌంట్లలో రూ.లక్ష ఒకేసారి డ్రాచేసే అవకాశం లేకపోవడం వల్ల చిక్కులు తెచ్చిపెడుతోంది. అధికారుల అనుమతితో రూ.2 లక్షల వరకు డ్రా చేసేందుకు లేఖ ఇవ్వాల్సిన పరిస్థితి వస్తోంది. నిరక్షరాస్యతతో లబ్ధిదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**లొకేషన్ తప్పుగా నమోదు అవ్వడంతో**
పునాది లెవల్? వరకు ఇల్లు నిర్మించుకున్న ఈమె పేరు జాదవ్ వందన. ఉట్నూరు మండలం శ్యామ్‌నాయక్ తండాకు చెందిన ఈమెకు రెండు నెలలుగా ఇందిరమ్మ బిల్లు రావడం లేదు. పంచాయతీ సెక్రటరీ జీపీఎస్ విధానంతో ఫొటో తీసి పంపించారు. అయినప్పటికీ బిల్లు ఎందుకు రాలేదని ఆరాతీస్తే స్థలం(లొకేషన్) తప్పుగా నమోదైనట్లుగా తేలింది.

## రూ.2కే కిలో ఉల్లి

- 45 కేజీల సంచిరూ.100లు
- కౌంటర్లను ఏర్పాటు

**టి మీడియా, సెప్టెంబర్ 21, కర్నూలు :**
కర్నూలులో 2 రూపాయలకే కిలో ఉల్లి విక్రయాలను జిల్లా కలెక్టర్ డాక్టర్.ఏ.సిరి ప్రారంభించారు. కర్నూలు వ్యవసాయ మార్కెట్?లో 45 కేజీల ఉల్లి సంచిని 100 రూపాయలకు అధికారులు ఇస్తున్నారు. రైతుల నుంచి మార్క్ ఫెడ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం క్వింటం ఉల్లి 1200 రూపాయలకు కొనుగోలు చేసింది.కొనుగోలు చేసిన ఉల్లిని వ్యాపారులు కొనుగోలు చేయగా మిగిలిన ఉల్లిని ప్రజలకు తక్కువ ధరకు అధికారులు ఇస్తున్నారు. మార్కెట్ యార్డులో 4 కౌంటర్లను ఏర్పాటు చేసి వినియోగదారులకు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్. ఏ.సిరి తెలిపారు. తక్కువ ధరకు నాణ్యమైన ఉల్లి వస్తుండడంతో వినియోగదారులు పెద్ద సంఖ్యలో వచ్చి తీసుకుని పోతున్నారు. రైతులకు వినియోగదారులకు రాష్ట్ర ప్రభుత్వం మేలు చేసిందని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.తెలుగు రాష్ట్రాల్లోనే అత్యధికంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉల్లి పంటను సాగు చేస్తున్నారు. అక్కడి భూములు ఈ పంటకు అనుకూలంగా ఉండడంతో రైతులు మొగ్గుచూపుతున్నారు. జిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణం 20817 హెక్టార్లు కాగా, 15000 హెక్టార్లలో పంట సాగైంది. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ఆరంభం కాకముందే ముందస్తు వర్షాలు కురవడంతో మే మాసంలోనే పెద్ద ఎత్తున ఉల్లిని రైతులు సాగు చేశారు. దీంతో సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో రావాల్సిన ఉల్లి జూలై మాసంలోనే రావడం ప్రారంభమైంది. కొద్దిరోజుల నుంచి కర్నూలు ఉల్లి మార్కెట్‌ను పెద్దఎత్తున పంట దిగుబడులు ముంచెత్తాయి.



### 13 వేల టన్నుల పంటను ప్రభుత్వం కొనుగోలు

ఉల్లి దిగుబడులు ఎక్కువ కావడంతో మార్కెట్‌లో ఒక్కసారిగా ధరలు పతనమైపోయాయి. ఉల్లిని కొనే నాథుడే లేకుండా పోయాడు. కొందరు రైతులు తమ పంటను మార్కెట్?లోనే వదిలిపెట్టి వెళ్లిపోయారు. మరికొందరు రైతులు పొలాల్లోనే కోయకుండా వదిలేశారు. ఇంకొందరు ఉల్లి గడ్డలను మేకలు, గొర్రెలకు వదిలేశారు. రైతుల పరిస్థితిని గమనించిన ప్రభుత్వం ఉల్లికి మద్దతు ధర ఇవ్వాలని నిర్ణయించింది. మార్క్ ఫెడ్ ద్వారా క్వింటా ఉల్లిని రూ.1200 చొప్పున కొనుగోలు చేయాలని ఆదేశించింది. వ్యాపారులు కొనుగోలు చేయని, తక్కువ ధరకు కొనుగోలు చేసిన ఉల్లికి మద్దతు ధర ఇస్తోంది. ఆగస్టు 31 నుంచి మార్క్ ఫెడ్ ఉల్లిని కొంటోంది. ఇప్పటి వరకు 13 వేల టన్నుల పంటను ప్రభుత్వం కొనుగోలు చేసింది.రైల్వే కాలనీ రోడ్ లో బతుకమ్మ సంబరాలు టి మీడియా, సెప్టెంబర్ 21, ఖమ్మం: రైల్వే కాలనీ రోడ్ నెంబర్ 10 ,11 కాలనీవాసులు అందరూ కూడా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు కులమత బేధాలు లేకుండా ఎంతో ఉత్సాహంగా చిన్నపిల్లలు మరియు ముస్లిం సోదరి సోదరీమణులు సంతోషంగా ఎంగిలి పూల బతుకమ్మ రమేష్ ఆధ్వర్యంలో చాలా ఉత్సాహంగా ఉల్లాసంగా కాలనీ వాసులందరూ పాల్గొన్నారు . రవి నాగరాజు వంశి ఆధ్వర్యంలో ఈ బతుకమ్మ కార్యక్రమం విజయవంతమైంది.



## రైల్వే కాలనీ రోడ్‌లో బతుకమ్మ సంబరాలు

**టి మీడియా, సెప్టెంబర్ 21, ఖమ్మం:**
రైల్వే కాలనీ రోడ్ నెంబర్ 10 ,11 కాలనీవాసులు అందరూ కూడా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు కులమత బేధాలు లేకుండా ఎంతో ఉత్సాహంగా చిన్నపిల్లలు మరియు ముస్లిం సోదరి సోదరీమణులు సంతోషంగా ఎంగిలి పూల బతుకమ్మ రమేష్ ఆధ్వర్యంలో చాలా ఉత్సాహంగా ఉల్లాసంగా కాలనీ వాసులందరూ పాల్గొన్నారు . రవి నాగరాజు వంశి ఆధ్వర్యంలో ఈ బతుకమ్మ కార్యక్రమం విజయవంతమైంది.

## టి మీడియాకి 10వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

**టి మీడియా,సెప్టెంబర్ 21,ఎండవల్లి:**
టీ మీడియా పదవ వసంతం లోకి అడుగు పెట్టిన సందర్భంగా ఎండవల్లి తాసిల్దార్ యాజమాన్యానికి,సిబ్బందికి సమస్తకు శుభాకాంక్షలు తెలిపారు. తహసిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్ మాట్లాడుతూటీ మీడియా నిజాలు నిర్భయంగా రాస్తూ ప్రజలకు సకాలంలో వార్తలు చేరవేస్తున్నందుకు ధన్యవాదాలు తెలుపారు.






# నకిలీ వైద్యుడి నిర్వాకం

- ప్రైవేట్ పార్ట్‌కు ఇంజెక్షన్
- యువకుడు మృతి

**టి మీడియా, సెప్టెంబర్ 21,బలోద్:** ఛత్తీస్‌గఢ్‌లోని బలోద్ జిల్లాలో నకిలీ వైద్యుడి వల్ల ఓ యువకుడు ప్రాణం కోల్పోయాడు. ఫేక్ డాక్టర్ చికిత్స సమయంలో యువకుడి ప్రైవేట్ భాగాలకు ఇంజెక్షన్లు చేశాడు. దీంతో యువకుడి ఆరోగ్యం క్షీణించి చనిపోయాడు. ఈ క్రమంలో యువకుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నకిలీ డాక్టర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

### అసలేం జరిగిందంటే?

బలోద్‌కు చెందిన సుభాష్ జనబంధు గత కొంత కాలంగా మూలవ్యాధితో (పైల్స్) బాధపడుతున్నాడు. దీంతో సుభాష్ కుటుంబం అతడిని వైద్యం కోసం ఈ ఏడాది మే 8న అర్జుండాలోని ఒక క్లినిక్‌కు తీసుకెళ్లింది. అక్కడ నకిలీ వైద్యుడు రేఖా రామ్ సాహు సుభాష్‌కు మూలవ్యాధికి చికిత్స చేశాడు. ఒకదాని తర్వాత ఒకటి చొప్పున మొత్తం తొమ్మిది ఇంజెక్షన్లను సుభాష్ ప్రైవేట్ భాగాలకు చేశాడు. చికిత్సగానూ రూ.8,000 వసూలు చేశాడు. అయితే మరుసటి రోజే అంటే మే 9న సుభాష్ ఆరోగ్యం క్షీణించింది. ఇంజెక్షన్ వేసిన ప్రదేశం నుంచి విపరీతంగా రక్తస్రావం ప్రారంభమైంది. అంతేకాదు కడుపు కూడా ఉబ్బింది.

### విషమించిన ఆరోగ్యం

సుభాష్ ఆరోగ్య పరిస్థితి విషమించిందని గ్రహించిన కుటుంబ సభ్యులు డాక్టర్ రేఖా రామ్ సాహుకు సమాచారం ఇచ్చారు. అయితే రోగి పరిస్థితి గురించి విన్న తర్వాత రేఖా రామ్ చికిత్స అందించడానికి బదులుగా తన ఫోన్?ను స్విచ్ఛాఫ్ చేశాడు. సుభాష్ ఆరోగ్య పరిస్థితి మరింత విషమించడంతో అతడిని కుటుంబ సభ్యులు భిలాయ్?లోని శంకరాచార్య ఆసుపత్రికి తరలించారు.

### ఆస్పత్రిలో మరణించిన సుభాష్

శంకరాచార్య ఆసుపత్రిలో చేసిన ప్రాథమిక తనిఖీలో రేఖా రామ్ సాహు తప్పుడు చికిత్స కారణంగా సుభాష్ ఆరోగ్య పరిస్థితి విషమంగా మారినట్లు తేలిందని బలోద్ ఎస్పీ యోగేశ్ కుమార్ పటేల్ తెలిపారు. శంకరాచార్య హాస్పిటల్?లో మూడు రోజులు చికిత్స అందించినా, సుభాష్ ప్రాణాలను వైద్యులు కాపాడలేకపోయారని పేర్కొన్నారు. యువకుడి మరణం తర్వాత అతడి కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్?లో ఫిర్యాదు చేశారన్నారు. ఈ కేసును ఎస్డీఓపీ దర్యాప్తు చేశారని, అందులో రేఖా రామ్ సాహు వైద్య డిగ్రీ నకిలీదని తేలినట్లు వెల్లడించారు. చికిత్స సమయంలో కూడా నకిలీ వైద్యుడు తీవ్ర నిర్లక్ష్యం వహించాడని స్పష్టం చేశారు. దీని ఫలితంగా సుభాష్ చనిపోయాడని తేల్చిచెప్పారు. ఈ క్రమంలో ఫేక్ డాక్టర్ రామ్ సాహుని అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. మరోవైపు, నకిలీ వైద్యుడు రామ్ సాహు తప్పుడు ఇంజక్షన్లు ఇచ్చిన కారణంగా ఆరోగ్యం క్షీణించి తన కుమారుడు మరణించాడని సుభాష్ తండ్రి ఆనందరావు జనబంధు ఆరోపించారు. ఫేక్ డాక్టర్?ను కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరారు.

### నిందితుడు అరెస్ట్

యువకుడి మరణం తరువాత అర్జుండా పోలీసులు నిందితుడు రేఖా రామ్ సాహుపై ఛత్తీస్?గఢ్ మెడికల్ కౌన్సిల్ చట్టం, 1987లోని సెక్షన్ 24 కింద చికిత్సలో నిర్లక్ష్యం, నకిలీ పత్రాలతో ప్రాక్టీస్ చేసినందుకు చర్యలు తీసుకున్నారు. నకిలీ డిగ్రీతో క్లినిక్?ను నడిపి ఓ యువకుడి నిండు ప్రాణాలు పోవడానికి కారణమైన నిందితుడు సుభాష్?ను అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపారు.

# బిహార్‌లో గేరు మార్చిన కాంగ్రెస్



సమావేశం జరగబోతోంది. దీనిలో అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ పాల్గొంటారు. శుక్రవారం (సెప్టెంబరు 26) నుంచి 10 రోజుల పాటు రాష్ట్రంలో 'హర్ ఘర్ అధికార్ యాత్ర'ను ప్రియాంక నిర్వహించనున్నారు. ఇంతకీ ఆమె పర్యటన ప్రధాన లక్ష్యాలు ఏమిటి? దీని ద్వారా రాజకీయంగా ఏం సాధించాలని కాంగ్రెస్ భావిస్తోంది? అధికార ఎన్‌డీఏ కూటమిని, నీతీశ్ సర్కారును హస్తం పార్టీ ఎలా ఢీకొనబోతోంది? ఈ కథనంలో తెలుసుకుందాం.

**తొలిసారిగా పట్నాలో సీడబ్ల్యూసీ భేటీ అందుకే?**

బిహార్‌లోని 3.41 కోట్ల మంది మహిళా ఓటర్లపై కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక ఫోకస్ పెట్టింది. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగినా, లోక్‌సభ ఎన్నికలు జరిగినా ప్రతిసారి ఫలితాలను నిర్ణయించడంలో మహిళా ఓటర్లే కీలక పాత్ర పోషిస్తున్నారు. వారు కోరుకున్న కూటమినే విజయం వరిస్తోంది. గత మూడు దశాబ్దాల్లో బిహార్ గడ్డపై ఎదురైన చేదు ఫలితాలతో మేల్కొన్న హస్తం పార్టీ దిద్దుబాటు చర్యలను మొదలుపెట్టింది. ప్రత్యేకించి మహిళా ఓటర్లు లక్ష్యంగా సెప్టెంబరు 24న పట్నాకు సోనియాగాంధీ, ప్రియాంకాగాంధీ వాద్రా రానున్నారు. నగరంలోని చారిత్రక సదాఖత్ ఆశ్రమంలో నిర్వహించే సీడబ్ల్యూసీ సమావేశంలో వారు పాల్గొంటారు.

**అలనాటి కంచుకోటలు సీమాంచల్, కోసీలపై గురి**

ప్రియాంకాగాంధీ 'హర్ ఘర్ అధికార్ యాత్ర' ద్వారా బిహార్‌లో మళ్లీ అధికారాన్ని సాధించాలనే తమ సంకల్పాన్ని కాంగ్రెస్ పార్టీ బయటపెట్టనుంది. చివరిసారిగా 2020లో జరిగిన బిహార్ అసెంబ్లీ పోల్స్‌లో కాంగ్రెస్ 19 సీట్లే గెల్చింది. ఈసారి కూడా వీలైనన్ని ఎక్కువ సీట్లలో పోటీ చేయాలని ఆ పార్టీ యోచిస్తోంది. ఒకప్పుడు రాష్ట్రంలోని సీమాంచల్, కోసీ ప్రాంతాల్లో కాంగ్రెస్‌కు పెద్దసంఖ్యలో అసెంబ్లీ సీట్లు వచ్చేవి. ఈసారి మళ్లీ ఆయా స్థానాల్లో తమ సత్తాను చాటుకోవాలని హస్తం పార్టీ అనుకుంటోంది. అందుకే సెప్టెంబరు 26 నుంచి 10 రోజుల పాటు ఆయా ప్రాంతాల్లోని జిల్లాల్లో ప్రియాంకాగాంధీ పర్యటనకు సన్నాహాలు చేశారు. ఆమె యాత్ర ఖగారియాలో మొదలుకానుంది. పూర్ణియా, మోతీహారి, పట్నాలోనూ కొనసాగనుంది.

**మహిళలు, ముస్లిం, బీసీ ఓటర్లపై ఫోకస్**

1990వ దశకం నుంచి బిహార్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. చివరకు ముస్లిం ఓటర్లు 50 శాతం దాకా ఉండే సీమాంచల్ ప్రాంతంలోని పలు అసెంబ్లీ సీట్లలోనూ కాంగ్రెస్ పార్టీకి గతంలో చుక్కెదురైంది. ప్రస్తుతం విపక్ష 'మహాఘట్బంధన్' (ఇండియా) కూటమిలో చక్రం తిప్పుతున్న ఆర్‌జేడీ అగ్రనేత లాలూప్రసాద్ యాదవ్ 30 ఏళ్ల క్రితం సోషల్ ఇంజినీరింగ్ ఫార్ములాను అమలు చేశారు. యాదవ, ముస్లిం వర్గాల ఓటర్లను ఏకంచేసి ఆశించిన రీతిలో ఎన్నికల ఫలితాలను సాధించారు. ముస్లిం ఓటర్లు ఆర్‌జేడీ పక్షాన చేరడంతో సీమాంచల్‌లో హస్తం పార్టీకి అనూహ్య భంగపాటు ఎదురైంది. ప్రస్తుతం ఎన్‌డీఏ కూటమి తరఫున బిహార్ సీఎంగా ఉన్న నీతీశ్ కుమార్, అలనాడు మహిళా ఓటర్లు, బీసీ ఓటర్ల సెంటిమెంట్‌తో గొప్ప ఎన్నికల ఫలితాలను సాధించారు. ప్రియాంకాగాంధీ రాష్ట్రంలో నిర్వహించనున్న 'హర్ ఘర్ అధికార్ యాత్ర' ద్వారా మహిళలు, ముస్లిం ఓటర్లు, బీసీల భరోసాను తిరిగి సాధించేందుకు కాంగ్రెస్ యత్నిస్తోంది. ఇందులో భాగంగా 'మహిళా సంవాద్' కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి మహిళా ఓటర్లతో ప్రియాంక సంభాషించనున్నారు. వారి జీవిత కష్టసుఖాలను అడిగి తెలుసుకుంటారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, జీవికా కార్యకర్తల సమస్యలను సైతం ప్రియాంక లేవనెత్తే అవకాశం ఉంది. 'మా బహిన్ మాన్ యోజన' స్కీం ద్వారా మహిళలకు ఆర్థికసాయాన్ని అందిస్తామని విపక్ష కూటమి ఇచ్చిన హామీని ఆమె జనంలోకి తీసుకెళ్లనున్నారు. తద్వారా ప్రస్తుతం తన మిత్రపక్షంగా ఉన్న ఆర్‌జేడీ ఎదుట వీలైనన్ని ఎక్కువ అసెంబ్లీ సీట్లను కేటాయించాలనే డిమాండ్‌ను పెట్టాలని హస్తం పార్టీ భావిస్తోంది. ప్రియాంకాగాంధీ చరిష్మా తమకు కలిసొస్తుందనే ఆశాభావంతో కాంగ్రెస్ వేగంగా రాజకీయ పావులు కదుపుతోంది.

**ప్రియాంకలో ఇందిరాగాంధీని జనం చూస్తున్నారు**

"ప్రియాంకాగాంధీ యాత్ర కోసం బిహార్‌లోని కాంగ్రెస్ క్యాడర్‌తో పాటు సాధారణ ప్రజలు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రియాంకలో ఇందిరాగాంధీని జనం చూస్తున్నారు. గతంలో ఇతర పార్టీల్లోకి వెళ్లిన కాంగ్రెస్ నేతలు, ఇప్పుడు ప్రియాంక చరిష్మా ప్రభావంతో మళ్లీ సొంతగూటికి చేరుతున్నారు. మహిళా ఓటర్లను ఆకట్టుకునే లక్ష్యంతో కాంగ్రెస్ పావులు కదుపుతోంది" అని బిహార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన అధికార ప్రతినిధి రాజేశ్ రాథోడ్ చెప్పారు.

**ప్రియాంక యాత్రపై కాంగ్రెస్ గంపెడాశలు**

'అసెంబ్లీ ఎన్నికలు సమీపించిన వేళ బిహార్‌లో ప్రియాంకాగాంధీ నిర్వహించే యాత్ర కలిసొస్తుందని కాంగ్రెస్ భావిస్తోంది. దీనివల్ల పార్టీ క్యాడర్‌లో జోష్ వస్తుందని ఆశిస్తోంది. ప్రియాంక పర్యటన ద్వారా మహిళా ఓటర్లకు చేరువ కావాలనే ప్రయత్నంలో కాంగ్రెస్ ఉంది. ఒకప్పుడు బిహార్ అనేది కాంగ్రెస్ కంచుకోట. కానీ ఇప్పుడు ఈ పార్టీకి 19 అసెంబ్లీ సీట్లే ఉన్నాయి. 2000 సంవత్సరం తర్వాతి నుంచి కాంగ్రెస్ పార్టీ ఆర్‌జేడీపైనే ఆధారపడుతూ వస్తోంది. ఈ ప్రతికూల అంశాన్ని అధిగమించేందుకు హస్తం పార్టీ ప్రస్తుతం యత్నిస్తోంది. సొంతంగా బలాన్ని పెంచుకునేందుకు కసరత్తు చేస్తోంది. విపక్ష కూటమిలోని పార్టీల మధ్య జరగబోయే అసెంబ్లీ సీట్ల పంపకాల్లో పైచేయిని సాధించాలని యోచిస్తోంది" అని సీనియర్ జర్నలిస్ట్ అరుణ్ పాండే విశ్లేషించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడమే ఉత్తమం

- సీఎం రేవంత్‌రెడ్డికి మంత్రుల సూచన
- మరోసారి చర్చించి తుది నిర్ణయం

**టి మీడియా, సెప్టెంబర్ 21,హైదరాబాద్ బ్యూరో :**

స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడమే ఉత్తమమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రులు సూచించినట్లుగా తెలుస్తోంది. ఈ అంశంపై అందుబాటులో ఉన్న మంత్రులతో శనివారం సాయంత్రం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్ రెడ్డి అంతర్గతంగా చర్చించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ తదితరులు పాల్గొన్నారు. ఎన్నికలకు వెళ్లడమే మంచిదని అత్యధికశాతం మంది మంత్రులు అభిప్రాయపడ్డారని పార్టీవర్గాలు వివరించాయి. అయితే, తుది నిర్ణయాన్ని సీఎంకే వదిలేసినట్లుగా సమాచారం. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచేలా సత్వరమే జీవో జారీ చేసే దిశగా కసరత్తు చేయాలని నిర్ణయించారు.

### త్వరలోనే తుది నిర్ణయం

ఈ ప్రక్రియపై స్పష్టత తీసుకుని 3, 4 రోజుల్లో మరోసారి ముఖ్యమంత్రి, మంత్రులు సమావేశమై స్థానిక సంస్థల ఎన్నికలపై తుది నిర్ణయం తీసుకోనున్నారు. సెప్టెంబరు నెలాఖరులోగా స్థానిక ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు గతంలో ఆదేశాలిచ్చిన విషయం తెలిసిందే. బీసీ రిజర్వేషన్ల బిల్లులను గవర్నర్‌కు పంపినప్పటికీ ఇంతవరకు ఆమోదం



పొందలేదు. గతంలో పంపిన బిల్లులపై కేంద్రం నుంచి ఎలాంటి స్పందన లేదు. బిల్లుల ఆమోదానికి బీజేపీ రాజకీయ కారణాలతో సహకరించదని, ఎన్నికలను వాయిదా వేయడం వల్ల ఉపయోగం ఉండదని కొందరు మంత్రులు చెప్పినట్లు తెలిసింది. బిల్లుల ఆమోదంతో సంబంధం లేకుండా రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వమే జీఓను జారీ చేసి ఎన్నికలకు వెళ్లేందుకు ఉన్న అవకాశాలను సైతం పరిశీలించినట్లుగా తెలుస్తోంది. ఒకవేళ న్యాయపరమైన అడ్డంకులు ఎదురైతే పార్టీపరంగా బీసీలకు 42% టికెట్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్తే ఏవిధంగా ఉంటుందనే కోణంలోనూ చర్చించినట్లు సమాచారం. చట్టప్రకారం అధికారికంగా రిజర్వేషన్లను అమల్లోకి తెచ్చిన తరువాతే ఎన్నికలకు వెళ్తే బాగుంటుందని సీఎంకు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ చెప్పినట్లు తెలిసింది. బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ శాసనసభలో ఆమోదించిన రాష్ట్రపతి, గవర్నర్లు బిల్లులను 90 రోజుల్లోగా ఆమోదించాలనే అంశంపై సుప్రీంకోర్టు తీర్పు వచ్చేవరకూ వేచి చూస్తే ఎలా ఉంటుందని సీఎం అడిగారని నేతలు తెలిపారు. హైకోర్టు తీర్పు ప్రకారం ఈ నెలాఖరులోగా ఎన్నికలకు వెళ్లడమే మంచిదని మంత్రులు సూచించినట్లు సమాచారం. చివరకు సీఎంకే నిర్ణయం వదిలేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ నెలాఖరులోగా నోటిఫికేషన్ ఇవ్వలేనిపక్షంలో మరింత గడువు కావాలని హైకోర్టును ప్రభుత్వం కోరాల్సి ఉంటుందనే దానిపైనా చర్చించినట్లు సమాచారం.

### ఆర్డినెన్స్ రాష్ట్ర గవర్నర్‌కు

బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కల్పనకు తెలంగాణ సర్కారు గత ఏడాది ఫిబ్రవరి నెల నుంచి కసరత్తు చేస్తోంది. కులగణన అనంతరం అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం ప్రవేశం పెట్టి, బిల్లును ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించారు. కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం పార్లమెంటు లోపల, బయటా పలు నిరసన కార్యక్రమాలను కూడా చేపట్టింది. అయినా ప్రయోజనం లేకుండాపోవడంతో ఆర్డినెన్స్ తీసుకొచ్చి రాష్ట్ర గవర్నర్‌కు పంపగా ఆమోదించకుండా ఆయన రాష్ట్రపతికి పంపించారు.దీంతో ప్రత్యేక అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేసి స్థానిక సంస్థల ఎన్నికలపై ఉన్న 50శాతం సీలింగ్‌ను ఎత్తివేస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేసి గవర్నర్‌కు పంపగా ఇప్పటి వరకు దానిపై కూడా ఎలాంటి పురోగతి లేదు. బిల్లును ఆమోదించి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చే అంశమనేది కీలకంగా మారింది. ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లకు సంబంధించి తుది నిర్ణయం తీసుకుని ఆ సమాచారాన్ని రాష్ట్ర ఎన్నికల సంఘానికి నివేదించాల్సి ఉంది.

## వీధి వ్యాపారులకు...

# కేంద్ర ప్రభుత్వం రుణాలు

**అక్టోబర్ 2 వరకే దరఖాస్తుకు అవకాశం**

**టి మీడియా, సెప్టెంబర్ 21, ఢిల్లీ బ్యూరో :** వీధి వ్యాపారులకు అండగా నిలిచేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకొచ్చింది. స్వనిధి రుణాల జారీకి శరవేగంగా చర్యలు తీసుకుంటున్నారు. లోక్ కల్యాణ్ పేరిట మున్సిపాలిటీల్లో ఈనెల 17 నుంచి అక్టోబరు 2 వరకు శిబిరాలు నిర్వహించి చిరు వ్యాపారులకు రుణాలు అందించేలా చర్యలు చేపట్టింది. ఈ పథకానికి లోక్ కల్యాణ్ మేళాగా పేరు మార్చి మేళాలను అధికార యంత్రాంగం నిర్వహిస్తోంది. ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపింది. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని నగర, పురపాలికలకు ఆదేశాలు జారీ అయ్యాయి. ప్రస్తుతం అర్హుల నుంచి సంబంధిత అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. తెలంగాణలోని వీధి వ్యాపారులకు ఈ మేళాలు ఎంతో ఉపయోగపడతాయని అధికారులు భావిస్తున్నారు.



### స్వయం సంఘాలతో బలోపేతం

వీధి వ్యాపారులను స్వయం సంఘాలుగా ఏర్పాటు చేసి వారి ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వ యంత్రాంగం చర్యలు చేపడుతోంది. కొవిడ్ వేళ వీధి వ్యాపారులకు ఆత్మనిర్భర్ భారత్ కింద లోన్లు పంపిణీ చేశారు. వాటిని సకాలంలో చెల్లించిన వారికి ఏటా రుణ పరిమితి క్రమంగా పెంచారు. మొదటి విడతలో రూ.10 వేలు ఇవ్వగా ప్రస్తుతం రూ.15 వేలకు ఇస్తున్నారు. సకాలంలో చెల్లించినవారికి రూ.20 వేల రుణం లభించనుంది. గతంలో లోన్ పొందినవారిలో చెల్లింపుల ప్రక్రియ సజావుగా ఉన్నవారిలో రూ.50 వేల రుణానికీ అర్హులుగా అధికారులు గుర్తించారు.

### క్రెడిట్‌కార్డుల జారీ

రాష్ట్రంలోని వీధి వ్యాపారులకు రూ.20 వేలు, రూ.50 వేల పరిమితితో క్రెడిట్ కార్డులు సైతం ఇవ్వనున్నారు. రుణాలతో పాటు కార్డులు వీధి వ్యాపారుల ఎదుగుదలకు మరింత దోహదపడనున్నాయి. ఐదేళ్లలో అనేక మంది రుణాలు పొంది తమ కుటుంబాలను చక్కగా పోషిస్తున్నారు. పదిహేను రోజుల పాటు వివిధ మున్సిపాలిటీల్లో మేళాలు నిర్వహిస్తామని, ఆసక్తి ఉన్న వారు రుణాలు పొందవచ్చని సెర్ప్? అధికారులు చెబుతున్నారు. చిరు వ్యాపారులు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికే ఇదో అవకాశం అని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ అధికారి శ్రీధర్‌రెడ్డి తెలిపారు.

### పెరిగిన రుణ మొత్తం

మొదటి విడతలో రూ.10 వేలు వీధి వ్యాపారులకు అందించారు. ఇప్పుడు లోక్ కల్యాణ్ మేళా ద్వారా రుణం రూ.15 వేలకు పెరిగింది.ఈ మొత్తం సక్రమంగా చెల్లిస్తే రెండో విడతలో రూ.20 వేలు ఇచ్చారు. ప్రస్తుతం రూ.25 వేలు అందిస్తారు.రూ.50 వేల రుణానికి అర్హత సాధించిన వ్యాపారులకు ఆ మొత్తాన్ని అందిస్తారు.

**సామాజిక భద్రత**

వీధివ్యాపారులకు సామాజిక భద్రత కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి సంక్షేమం కోసం ఈ పథకాలు అమలు చేయనున్నాయి. అర్హులైన లబ్ధిదారుడిని సెంట్రల్ స్కీంకు కనెక్ట్? చేస్తారు. ఆహార భద్రత కార్డుతోపాటు ఇన్సూరెన్స్, తదితర సౌకర్యాలు అందించడానికి గుర్తిస్తారు.

### కొత్తవారికి అవకాశం

గతంలో వీధి వ్యాపారులకు ఐడీ కార్డులు అందించారు. వడ్డీ వ్యాపారులతో ఇబ్బందులు పడకుండా నేరుగా బ్యాంకుల ద్వారా స్వల్పకాలిక రుణాలు అందించారు. వేల సంఖ్యలో వీధివ్యాపారులు లోన్లు తీసుకొని చెల్లించడంతో మళ్లీ ఎక్కువ మొత్తం రుణం పొందడానికి అర్హత సాధించారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నవారికే ఇన్నాళ్లూ ఈ లోన్లు అందించారు.

# కుటుంబమంతా ఒకే చోట

- ఇదే బతుకమ్మ పండగ
- విదేశాల్లోనూ వైభవంగా

**టి మీడియా, సెప్టెంబర్ 21,హైదరాబాద్ బ్యూరో :** పర్యావరణంతో మమేకమయ్యే పండగల్లో బతుకమ్మ ఒకటి. ప్రకృతిని దైవంగా పూజించే పండుగగా ప్రత్యేకతను చాటుతుంది. తెలుగు లోగిళ్లలో పూల పండుగ వెల్లి విరుస్తుంది. రోజుకోరకం ఆహారపదార్థాలు వండి ఇచ్చి పుచ్చుకోవడం మనుషుల మధ్య ఆప్యాయతను, అనురాగాలను రెట్టింపు చేస్తుంది. ఉమ్మడి మెదక్, వికారాబాద్ జిల్లాలలో చిన్నా పెద్దా ముచ్చటగా చేసుకునే ఈ వేడుక సామాజిక సందేశాన్ని ఇస్తుంది.



### మూలాలు తెలుసుకునేలా

పాఠశాలల్లో చదువుతున్న పిల్లలకు దసరా సెలవులు రావడంతో కుటుంబమంతా ఒక చోటికి చేరుతోంది. ఫలితంగా మన సంస్కృతి, సంప్రదాయాలు వాటి మూలాలను తెలుసుకునేందుకు ఉత్సవాలు ఎంతగానో దోహదం చేస్తున్నాయి. మరోవైపు యువత జానపద గీతాలు రూపొందిస్తున్నారు. బేషజాలు లేకుండా కళల మేళవింపుతో కోలాటం, దాండియా ఆడుతున్నారు.



### దేశవిదేశాలకూ విస్తరించి

ఈ ఉత్సవాలు ఇతరదేశాలకు విస్తరించాయి. సింగపూర్?లో తెలంగాణ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సంబరాలు నిర్వహిస్తున్నారు. 15 ఏళ్లుగా చేస్తున్నారు. అక్కడా అందరూ సద్దుల బతుకమ్మ వరకు పండుగను వైభవంగా నిర్వహిస్తారు.

### పర్యావరణ కాలుష్యం పై స్పృహ

పర్యావరణాన్ని గౌరవించే సంప్రదాయం ప్రత్యేకంగా చెప్పవచ్చు. గునుగు, తంగేడు లాంటి వివిధ రకాల పుష్పాలతో పేర్చి ఓలలాడిస్తూ బతుకమ్మను నిమజ్జనం చేయడం వల్ల జల కాలుష్యాన్ని తగ్గింస్తుంది. ఈ కార్యాక్రమం గొప్ప అనుభూతిని పంచుతుంది. కుంటలు, చెరువులలో నీరు కాలుష్యానికి దూరంగా ఉంటే దానిపై ఆధారపడి నివసిస్తున్న జీవజాతులు బాగుంటాయనే సత్యాన్ని మనకు గుర్తు చేస్తుంది.

### మన సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక

బతుకమ్మ పండుగ తరతరాలుగా మన సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తోంది. ఈ సంస్కృతిని ఏళ్ల తరబడి మన పూర్వికుల నుంచి నేటి వరకు కాపాడుకుంటున్నాము. ప్రతి సంవత్సరం విద్యాలయాల్లో అట్టహాసంగా బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్నాము. ఇలా ఉత్సవాలు నిర్వహించడం ద్వారా పండుగ ప్రాశస్త్యాన్ని భవిష్యత్తు తరాల వారికి చేరేలా ప్రతి ఒక్కరం కృషి చేస్తున్నాము.

### ప్రజలను ఏకం చేసే పండుగ

అందరినీ ఒక చోటకు చేర్చి కలిసికట్టుగా ఆడుతారు. ఊరుమ్మడి పండుగగా ఐక్యతారాగం వినిపిస్తుంది. ప్రాంతం, కులం అనే విబేధాలు లేకుండా ప్రజలను ఏకం చేస్తుంది. మూఢ నమ్మకాన్ని తొలగించేలా సిద్దిపేట ప్రాంతంలో బాలవికాస స్వచ్ఛంద సంస్థ వితంతువులను భాగస్వాములను చేస్తూ సంబరాల ప్రత్యేకతను చాటుతున్నాయి.

### బతుకమ్మ పేర్చడం నేర్చుకున్నా

సిద్దిపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బీఏ తృతీయ సంవత్సరం చదువుతున్నాను. స్వస్థలం చిన్నకోడూరు మండలం శంకరాయకుంట. బతుకమ్మ వేడుకలు ఉత్సాహాన్నిస్తాయి. బతుకమ్మ పేర్చడం నేర్చుకున్నాను. దాండియా, కోలాటం ఆడుతామని కళాశాలకు చెందిన విద్యార్థిని అంటుంది.